epaper.manachourasta.com

# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 41 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం, 08 జనవరి 2026 | పేజీలు : 05



సమీక్షలో 'పల్లా' సమస్యల ఏకరువు

2




# హైదరాబాద్‌కు దీటుగా ఓరుగల్లు అభివృద్ధి

▪ మంత్రి పొంగులేటి

హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వివిధ అభివృద్ధి అంశాలపై రాష్ట్ర మంత్రి సీతక్క, ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్లోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

*- మన చౌరాస్తా, హనుమకొండ ప్రతినిధి*

2 లో

# కేటీఆర్.. ఓ తుపాకి రాముడు



- అధికారం పోయిన అహంకారం తగ్గలే
- 'పల్లా'కు కొనడం.. అమ్మడమే రాజకీయం
- పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్
- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై విమర్శలను ఖండించి కాంగ్రెస్

3






# హైదరాబాద్‌కు దీటుగా ఓరుగల్లు అభివృద్ధి

- ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి
- 12 నియోజకవర్గాల అభివృద్ధిపై సమీక్ష
- పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

**మన చౌరాస్తా, హనుమకొండ ప్రతినిధి :** హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వివిధ అభివృద్ధి అంశాలపై రాష్ట్ర మంత్రి సీతక్క, ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్లోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్, వరంగల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాల్వల వ్యవస్థ, పారిశుద్ధ్యం, ఇన్నర్ రింగ్ రోడ్డు, భద్రకాళి మాఢ వీధులు, భద్రకాళి చెరువు పూడికతీత పనులు, రెండు పడక గదుల ఇళ్లు,



ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, యూరియా, ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రబీ సీజన్ కు సంబంధించి సంసిద్ధత, తదితరు అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి పెండింగ్ లో ఉన్న సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించాలని, గృహ నిర్మాణశాఖ ఎండి వి. పి గౌతమ్ ను ఆదేశించారు. పైలెట్ గా చేపట్టిన గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అలాగే వాటికి చెల్లింపులు చేయాలని, గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాబడిన ఇళ్ల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని హౌసింగ్ ఏం డి ని ఆదేశించారు. ఏప్రిల్ మాసంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. రెండు పడకల గదుల ఇళ్ల ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, స్థానిక ఎమ్మెల్యేల సూచనలను పరిగణనలోకి తీసుకొని పొజిషన్లో ఉన్న లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలని అన్నారు. ఈ నెల 20వ తేదీల్లోగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేసి మౌలిక సదుపాయలైన మంచి నీటి సౌకర్యం తో పాటు విద్యుత్తు, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలన్నారు. ఒక్కసారి లబ్ధిదారులను ఎంపిక చేశాక, ఎల్ 3, ఎల్ 2 అనే సమస్యలు ఉత్పన్నం కాకూడదని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమీక్షలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, మురళీ నాయక్, గండ్ర సత్యనారాయణ, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతం, ఈఎన్సీ భాస్కర్ రెడ్డి, ఇంచార్జి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శివరామ్ ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లోని కలెక్టర్లు స్నేహ శబరిష్, డాక్టర్ సత్య శారద, రాహుల్, షేక్ రిజ్వాన్ బాషా, అద్వైత్ కుమార్, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మంత్రి సమీక్షలో సమస్యల ఏకరువు పెట్టిన 'పల్లా'

**జనగామ, మన చౌరాస్తా :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన హన్మకొండ కలెక్టర్ కార్యా లయంలో జరిగిన సమీక్షలో జనగామ ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పలు ప్రజా సమస్యలను ఇంచార్జ్ మంత్రికి వివరించారు. -యూరియా సరఫరా ఉన్న లోపాలను మంత్రి దృష్టి తీసుకెళ్లారు. -గత యాసంగి బోనస్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. -ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు ఇవ్వాలని కోరారు. డబుల్ బెడ్ రూం ఇండ్లను మరమ్మతు చేసి అర్హులకు కేటాయించాలని కోరారు. -గానుగుపహాడ్, చిటకోడూరు బ్రిడ్జిలు వెంటనే మంజూరు చేయా లని మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లారు.



## ఇందిరమ్మ ఇండ్లలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

**హనుమకొండ, మన చౌరాస్తా :** ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఇంచార్జి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరమ్మ ఇళ్ల పురోగతి మీద మాట్లాడుతూ జిల్లా ముందంజలో ఉందని, మంజూరు అయిన ఇళ్లను త్వరగా గ్రౌండింగ్ చేయడం వల్ల రాష్ట్ర స్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని వివరించారు.









# కేటీఆర్.. ఓ తుపాకి రాముడు

- అధికారం పోయిన అహంకారం తగ్గలే
- 'పల్లా'కు కొనడం.. అమ్మడమే రాజకీయం
- పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్
- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై విమర్శలను ఖండించి కాంగ్రెస్

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించి అడ్డదిడ్డంగా దోచుకున్న కేటీఆర్‌కు అధికారం పోయినా అహంకారం తగ్గ లేదు.. అందుకే తుపాకి రాముడి నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నాడు.. ఇప్పటికైనా ఆయన ఒల్లు.. నోరు.. దగ్గర పెట్టుకోవాలి.. లేకుంటే ఉరుకునేది లేదు..' అని పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ హెచ్చరించారు. కేటీఆర్ జనగామ పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన తీవ్ర విమర్శలపై లక్ష్మీనారాయణ నాయక్తో పాటు జనగామ కాంగ్రెస్ నేతలు స్పందించారు. కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ జనగామలో విలేకరులతో మాట్లాడారు. రాహుల్ గాంధీ గారిని 'లీడర్ కాదు.. రీడర్' అని వ్యాఖ్యానించడం కేటీఆర్ రాజకీయ అవగాహన లేనితనానికి నిదర్శనమని అన్నారు. అవును.. రాహుల్ గాంధీ భారతదేశ ప్రజల కష్టాలను చదివే రీడర్, దేశంలో జరుగుతున్న ఓటు చోరీని గుర్తించిన రీడర్, దేశ భవిష్యత్తును మార్చబోయే రీడర్ అని వారు స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనగామ, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కొనడం.. అమ్మడం తప్ప ఇంకేమైనా తెలుసు అని ప్రశ్నించారు. మాజీ మంత్రి దయాకర్ రావును ఒక సామాన్య కార్యకర్తలా కేటీఆర్ బండి పక్కన పరిగెత్తించి అవమానించారని అన్నారు. సీనియర్ నేత కడియం శ్రీహరిని విమర్శించిన కేటీఆర్కు ఆయన అనుభవం అంత వయసు లేదని, దశాబ్దాల అనుభవం ఉన్న కడియం వాడుకునేందుకే బీఆర్ఎస్‌లోనికి తీసుకెళ్లారని అన్నారు. ఆయనను విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదన్నారు.

## దమ్ముంటే బహిరంగ చర్చకు రండి : శివరాజ్ యాదవ్

కాంగ్రెస్ నేతలు, ప్రజా ప్రభుత్వం విమర్శలు చేస్తున్న కేటీఆర్, వాళ్ల నాయిన కేసీఆర్ దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ సవాల్ విసిరారు. పదేళ్లలో వాళ్లు ఏం చేశారు.. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో తెలియాలంటే.. బహిరంగ చర్చకు రావాలన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత వారికే దక్కుతుందన్నారు. మరో సారి కాంగ్రెస్ నేతలపై విమర్శలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. జనగామ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీసీసీ సభ్యులు చెంచారపు



శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్, మార్కెట్ మాజీ చైర్మన్లు ఎర్రమల్ల సుధాకర్, మహేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచ రాములు, డాక్టర్ రాజమౌళి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వంగాల కళ్యాణి, సేవాదళ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, వగలబోయిన యాదగిరి, దిశా సభ్యులు బక్క శ్రీను, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, కాగితాపురం మహేందర్ రెడ్డి, సర్వల నర్సింగరావు, జిల్లెల్ల సిద్ధారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి వంగాల మల్లారెడ్డి, చెంచారపు కరుణాకర్ రెడ్డి, చింతకింది మల్లేష్, మార్కెట్ డైరెక్టర్ బొట్ల నర్సింగ్ రావు, వికలాంగుల సంఘం అధ్యక్షుడు మేకల సమ్మయ్య, వార్డుల అధ్యక్షులు విజయ్, మిద్దెపాక స్టాలిన్, ఆజాం తదితరులు పాల్గొన్నారు.

# సోమన్న ఆలయానికి రూ.3. 38 లక్షల ఆదాయం

పాలకుర్తి, మన చౌరాస్తా : పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అభిషేక పూజ సామాగ్రి సప్లై చేయుటకు నిర్వహించిన టెండర్ డ్రా ద్వారా రూ.3,38,000 ఆదాయం వచ్చినట్లు ఆలయం ఈవో భాగం లక్ష్మి ప్రసన్న తెలిపారు. బుధవారం ఆలయంలోని కల్యాణ మండపంలో సీల్డ్ టెండర్ డ్రా ద్వారా నిర్వహించారు. 38 మంది షెడ్యూల్ కొనుగోలు చేయగా నల్లగొండ దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.భాస్కర్ డ్రా తీయగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సింగ శ్రీలత అభిషేకం సామాగ్రి సప్లై చేయుటకు ఎంపికైనట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.వేదావతి, సర్పంచ్ కమ్మగాని విజయ, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ సిబ్బంది, టెండర్ దారులు పాల్గొన్నారు.



## గొర్రెల కాపరుల సంక్షేమమే

# రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- వంగర సర్పంచ్ గజ్జల సృజన రమేష్

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, గొర్రెల కాపరుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పశువులకు సకాలంలో నట్టల మందు వేయడం ద్వారా వివిధ రకాల వ్యాధులు నివారించబడటంతో పాటు పశువుల ఆరోగ్యం మెరుగుపడి రైతులకు ఆర్థిక లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖకు చెందిన డాక్టర్ పి. వంశీ, భవిత వరుణ్ పాల్గొని రైతులకు పశువుల ఆరోగ్య సంరక్షణపై అవసరమైన సూచనలు అందించారు. అలాగే గ్రామ వార్డు మెంబర్లు కాల్వ అంజలి సంపత్ సహా పలువురు రైతులు, గొర్రెల కాపరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఓవర్ స్పీడ్‌పై వాహనదారులకు అవగాహన

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా జనగామ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రఘునాథపల్లి టోల్ గేట్ వద్ద ఓవర్ స్పీడ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులకు పరిమితిని మించి వేగంతో వెళ్లకూడదని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎంవిఐ మహేష్ గౌడ్, కానిస్టేబుల్ వెంకటేష్, హోంగార్డులు శ్రీను, రణధీర్, సాంబమూర్తి పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామానికి చెందిన కుంటవెనుక ఆంజనేయులు, నరసవ్వ కూతురు కమల గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలిసి మన సర్పంచ్ జహంగీర్ గౌడ్ ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

## అభివృద్ధి పనుల పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన లేబర్ ఆఫీస్ భవన నిర్మాణ, బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం పరిశీలించారు. లేబర్ ఆఫీస్ భవన నిర్మాణ పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను ఆయన సమగ్రంగా సమీక్షించారు. మిగలిన పనులను గడువులో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# యుద్ధ ప్రాతిపదికన త్రిశూలం చౌరాస్తా పనులు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో వీరభద్రస్వామి ఆలయ కమాన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన భారీ త్రిశూలం, నాలుగు నందుల విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. త్రిశూలం చౌరస్తా ఏర్పాటుకు గాను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సుమారు రూ.25 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. బుధవారం నాడు నాలుగు నంది విగ్రహాల చుట్టూ యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న అభివృద్ధి పనులను ఆలయ సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా సూచించారు.





# మంత్రి పొన్నంను కలిసిన రంగయ్యపల్లి సర్పంచ్

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** రంగయ్యపల్లి గ్రామ సర్పంచ్ మండల రజిత మహేష్ దంపతులు బుధవారం హుస్నాబాద్లోని మంత్రి కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రంగయ్యపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని మంత్రి కోరారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, సుమారు 30 గుంటల విస్తీర్ణంలో దాదాపు రూ.30 లక్షల విలువ చేసే భూమిని వ్యాపారవేత్త లక్కీరెడ్డి తిరుపతి రెడ్డి గ్రామానికి విరాళంగా ఇచ్చిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూమిని గ్రామ ఆడబిడ్డలు బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడుకునేందుకు వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ భూమికి త్వరలో భూమిపూజ కార్యక్రమానికి రావాలని మంత్రి గారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో జిమ్మల భీంరెడ్డి, చేవ్వాలా బుచ్చయ్య, సట్ల రఘుపతి, జిమ్మల మల్లారెడ్డి, పెండ్యాల మొగిలి, ఎలాబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు రెడీ కావాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



**జనగామ, మన చౌరాస్తా :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, నామినేషన్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శంగా చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జనగామ, స్టేషన్ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు రండి..

## కేంద్ర సహాయ మంత్రి సంజయ్కు ఆహ్వానం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** ఈ నెల 10వ తేదీ నుంచి జరగనున్న కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావలసిందిగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కి ఆలయ అధికారుల తరపున ఆహ్వానం అందజేశారు. బుధవారం కరీంనగర్లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ ఈవో కిషన్ రావు ఆయనకు ఆహ్వాన పత్రికను అందించారు. అలాగే ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉప ప్రధానార్చకులు కే. రాజయ్య, బిజెపి నాయకులు కంకల సదానందం, పొడపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుంగిన రోడ్డును బాగుచేయండి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** 365 బీ హై వే పైగల కల్వర్ట్ ఉన్న దగ్గర రోడ్డు పూర్తిగా కృంగి పోయి ప్రమాదాలకు నిలయంగా మారిందని, దానిని మరమ్మతులు చేపట్టాలని డీవైఎఫ్ఐ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. బుధవారం కల్వర్ట్ వద్ద కుంగిన రోడ్డును పరిశీలించి మాట్లాడారు. వాహనదారులకు కల్వర్ట్ దగ్గర కుంగి ఉన్న రోడ్డు కనిపించక పోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి తడూరి ప్రవీణ్, జిల్లా నాయకులు గుండె పవన్ కళ్యాణ్, భాను పాల్గొన్నారు.



# డీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** నూతనంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కేతిరి లక్ష్మారెడ్డి, మహారాష్ట్ర సర్పంచులు డప్పు



శ్రీనివాస్, గజ్జేల సృజన రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, నాయకులు పిడిశెట్టి కనకయ్య, ఊస కోయిల ప్రకాష్, మాడుగుల గోపి తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ బంజారా భవన్ అభివృద్ధికి కృషి

**కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ**



**హుస్నాబాద్, మన చౌరాస్తా :** హుస్నాబాద్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న బంజారా భవన్ పూర్తి చేయడం తన బాధ్యత అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కరీంనగర్లోని తన నివాసంలో హుస్నాబాద్ గిరిజన సంఘాల నాయకులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు వినతిపత్రం సమర్పిస్తూ.. గత ప్రభుత్వ హయాంలో ఒక కోటి రూపాయలతో భవనం కొంత మేర పూర్తయిందని, ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ 50 లక్షలు మంజూరు చేసినప్పటికీ, భవనం పూర్తి కావడానికి మరిన్ని నిధులు అవసరమని వివరించారు. భవన నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని, పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాలంటే మరో 3 కోట్ల రూపాయలు అవసరమని కోరారు. నాయకుల విజ్ఞప్తిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. గిరిజన బిడ్డల ఆత్మగౌరవ ప్రతీక అయిన బంజారా భవనాన్ని సత్వరమే పూర్తి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రత్యేక కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి 3 కోట్ల రూపాయలను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. భవనం పూర్తయితే పేద ప్రజలకు వివాహాలు, శుభకార్యాలు మరియు సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు మంత్రికి కోరారు తమ విన్నపానికి తక్షణమే స్పందించిన మంత్రికి గిరిజన నాయకులు కృతజ్ఞతలు, తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ జెడ్పిటిసి మాలోత్ భీలు నాయక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్, తాజా మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, అర్జున్ నాయక్, రామ్ దాస్ నాయక్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, గుగులోతు తిరుపతి నాయక్, రాజు నాయక్, మోహన్ నాయక్, సుధాకర్ నాయక్, రవి నాయక్, లక్పతి నాయక్, సంతోష్ చావన్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై కేటీఆర్ వ్యాఖ్యలు

# అసహనానికి నిదర్శనం

**– మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్**



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీపై మాజీ మంత్రి కేటీఆర్ ఉపయోగించిన భాషపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీని ఆ స్థాయి భాషలో విమర్శించడం కేటీఆర్ అసహనం పరాకాష్టకు చేరిందని విమర్శించారు. ఓటముల పరంపర కొనసాగుతున్న సమయంలో ఓపిక కోల్పోయి, రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా పెద్దవాడినయ్యానని భావించడం సరికాదని పొన్నం ప్రభాకర్ అన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం అలాగే దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని, అయితే అసహనాన్ని, ఫ్రస్టేషన్ను ఈ విధమైన భాష ద్వారా చూపించడం తగదని సూచించారు. ఇకపై రాహుల్ గాంధీపై ఈ రీతిలో విమర్శలు మానుకోవాలని, లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

## గ్రామాభివృద్ధికి సహకరించండి



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** ముత్తారం గ్రామ పంచాయతీలో మొదటి గ్రామసభ బుధవారం నిర్వహించారు. సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించిన గ్రామసభలో ఉప సర్పంచ్ మాట్ల హరికుమార్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని సమస్యలను చేపట్టవలసిన అభివృద్ధి పనులపై చర్చించి యాక్షన్ ప్లాన్ తయారు చేశారు. గ్రామస్తులు పలు సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని పాలకవర్గం హామీ ఇవ్వడం జరిగింది ముఖ్యంగా మంచినీరు డ్రైనేజీ స్ట్రీట్ లైట్లు పారిశుద్ధ్యం విద్యుత్ సిబ్బంది సమయపాలన వంటి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. గ్రామంలో ఎక్కడ అపరిశుభ్రత లేకుండా వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే మహిళా గ్రామ సమైక్య భవన నిర్మాణం కోసం తీర్మానం చేశారు. అవసరమైన చోట స్తంభాల ఏర్పాటు తో పాటు స్ట్రీట్ లైట్లు స్మశాన వాటిక పల్లె ప్రకృతి వనంకు విద్యుత్ కనెక్షన్, మంచినీటి పైపులైను లీకేజ్ లేకుండా చర్యలు చర్చించి పలు తీర్మానాలు చేయడం జరిగింది. ముత్తారం చెరువు స్థానిక మత్స్యకారులతో నిర్వహణ చేయాలని కొందరు గ్రామస్తులు వినతిపత్రం అందజేసారు. మత్స్య శాఖ అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



## నేడు అర్చక ఉద్యోగ జేఏసీ సదస్సు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ఉమ్మడి మెదక్ అర్చక ఉద్యోగ జేఏసీ సమావేశాన్ని కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణ మండపంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్చక జేఏసీ నాయకులు కోరారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి.వి.ఆర్ శర్మ తదితర రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా అర్చక ఉద్యోగ జేఏసీ నేతలు దిలీప్ జోషి, కృష్ణమాచారి, శ్రీనివాస్, సోమన్న, శివ, తెలంగాణ రాష్ట్ర వీర శైవ అర్చక సంఘం అధ్యక్షుడు గుంటి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కార్డుల పంపిణీ

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ ఇన్పుట్లు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన యూరియా కార్డు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల వ్యవసాయ శాఖ అధికారులు అన్నారు. మంగళవారం కొమురవెల్లి మండలంలోని కిష్టంపేటలోని రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా కార్డుల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సక్రమంగా, పారదర్శకంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. యూరియా కార్డు వినియోగ విధానం, ఎరువుల సమతుల్య వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కిష్టంపేట సర్పంచ్ పంజాల జ్యోతి మల్లేశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఐనాపూర్ గ్రామాన్ని ఆదర్శంగాతీర్చిదిద్దుతా...

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమరవెల్లి మండలం ఐనాపూర్ గ్రామాన్ని అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ తెలిపారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి ప్రతి గల్లి గల్లి తిరుగుతూ ప్రజలతో మమేకమై మాట్లాడుతూ ఇంటి చుట్టుపక్కల చెత్త చేదారం లేకుండా చూసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని, విధిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ బాల్ నర్సయ్య, ఉప సర్పంచ్ మల్లం శ్రీనివాస్, వార్డు సభ్యులు వేముల అంజయ్య, గనెబోయిన మౌనిక శివ, మల్లం మానస స్వామి, పిన్నింటి రేఖ రత్నం, దొమ్మాట అజిత్ రెడ్డి, మొగుల ప్రశాంత్, లంబ సంధ్య శ్రీకాంత్, దండు శ్రీనివాస్, దండు రవీందర్, కొమ్ము కవిత రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్

**మద్దూరు, మన చౌరాస్తా :** మద్దూరు మండలము లోని రేబర్తి గ్రామ పంచాయతీలో ఉన్న అంగన్వాడీ సెంటర్ ను సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ బియ్య రమేష్ సందర్శించారు. సెంటర్లో చిన్న పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం తరపున సరఫరా అయ్యే పౌష్టిక ఆహారము గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు హెల్త్ సబ్ సెంటర్ ను విజిట్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, అంగన్వాడీ టీచర్ జ్యోతి, నిర్మల, ఏఎన్ఎం మల్హోత్రి, ఆశ కార్యకర్తలు యశోద, కనక లక్ష్మి పాల్గొన్నారు

## మనుమయ సంఘం జనగామ

# జిల్లా అధ్యక్షుడిగా సాంబచారి




**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం విస్తృతస్థాయి సమావేశం జనగామ జిల్లా కేంద్రంలో విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడే దీగోజు నరసింహచారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మనుమయ సంఘం అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి హాజరై మాట్లాడుతూ నేడు కమ్మరి వడ్రంగి వృత్తిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. 15 అంశాలతో కూడిన నివేదికను ముఖ్యమంత్రికి అందజేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు, కోశాధికారి గ్రంథాల శ్రీనివాస్ చారి, సోషల్ మీడియా చైర్మన్ మేడోజు శంకరాచారి, ప్రచార కార్యదర్శి మేడోజు రాం బ్రహ్మం, బీసీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ అనంతోజు బ్రహ్మాచారి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడిగా దీగోజు నరసింహాచారి, జిల్లా అధ్యక్షుడిగా దీగోజు సాంబాచారి, ప్రధాన కార్యదర్శిగా సాతెల్లి రాజు, కోశాధికారి మారపల్లి శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులుగా బండ్ల మల్లేష్ చారి, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ కుమార్ను ఎన్నుకున్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**